# తెలంగాణలో మా ప్రభుత్వం వస్తే..

# సంగంబండ పూర్తి... నిరుద్యోగ భృతి

## ఉచితంగా సిలిండర్, రెవెన్యూ డివిజన్, డిగ్రీ కాలేజీ పూర్తిచేస్తాం: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణలో తమ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న భీమా ప్రాజెక్టును పూర్తిచేసి వ్యవసాయానికి తాగునీరు, సాగునీరు అందిస్తామని నిరుపేద మహిళలకు ఉచితంగా సంవత్సరంలో నాలుగు సిలిండర్లు ఇస్తామని చదువుకున్న నిరుద్యోగులకు అందరికి నిరుద్యోగ భృతి ఇస్తామని, మక్తల్ నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ డిగ్రీ కాలేజీ పూర్తిచేస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి కాంగ్రెస్ బి టీమని అందుకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలందరూ కెసిఆర్ ప్రభుత్వంలో కలిసిపోయారని అలాంటి వాటికి చేయడం దండగ అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గం అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కర్ణాటక ఎంపి మునిస్వామి, మక్తల్ అభ్యర్థి జలంధర్‌రెడ్డి, నారాయణపేట


ప్రజలకు అభివాదం చేస్తున్న అమిత్‌షా, బిజెపి నాయకులు


సభకు హాజరైన ప్రజలు


మాట్లాడుతున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

అభ్యర్థి హాజరయ్యారు. 2018 ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపిస్తా అన్న మాటని కెసిఆర్ పూర్తి చేయలేదని అబద్ధాల మాటలతో కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని కెసిఆర్ ప్రభుత్వం మద్యం కుంభకోణంలో నల్లమట్టి, ఇసుక భూ ఆక్రమణలతో కెసిఆర్ ప్రభుత్వము ఎమ్మెల్యేలు వ్యాపార చీకటి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని అలాంటి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. నారాయణపేట జిల్లాలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నందున టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తానన్నారు.

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగ సభకు జనం..?**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభకు భారీగా జనాన్ని తరలించాలనుకున్న ఆశించినంత జనం రాకపోవడం మాటి మాటికి ఆయన నోట్లో రామ జన్మభూమి హిందుత్వవాదం వల్లెవేయడం కేంద్ర హోంమంత్రి స్థానిక సమస్యలను మాటి మాటికి చెప్పడం రాజకీయ వెలితిగా అనిపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# రామరాజ్యం తీసుకొస్తాం..!

## కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒక్కటే
## పేపర్ లీక్‌చేసి నిరుద్యోగులతో ఆటలు
## యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 26 ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటే నని, ఎవరికి వేసిన ముగ్గురికి వేసినట్లేనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. బిజెపి అ భ్యర్థిని గెలిపిస్తే, రాష్ట్రంలో బిసి అభ్యర్థి సీఎం అవుతా డని వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి మహబూబ్‌నగర్ అభ్య ర్థి మిథున్‌రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో టిఆర్ ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటమాడు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగేతా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో బిసి మంత్రిగా ఉన్న వ్యక్తి బిసిలనే ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపించారు. పాలమూరులో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో సీరియల్ నంబర్ ఒకటి కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేయండి నేను రామరాజ్యం తీసుకొస్తా అంటూ ప్రకటించారు. బిసి మంత్రిని ఒప్పుకునే, పాలమూరు శాసనసభ్యులు, తన పదవీకాలం మొత్తం ఇబ్బంది పెట్టింది బిసిలనే అని విమర్శించారు. కండువాలు, టోపీలు, వేషాలు మార్చడం తప్ప మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నం శ్రీనివాస్‌రెడ్డితో ఏమి


మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

అవ్వదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగు తానని హామీ ఇవ్వలేని కాంగ్రెస్ నాయకులు, ఇక ఆరు హామీలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బిసి ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీ ఒకవైపు, అన్యాయా లు, అక్రమాలు, అరాచకాలు చేసిన పార్టీలో మరోవై పు ఉంది. ప్రజల నిర్ణయం ఎటువైపో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. అవినీతి అక్రమ అరాచక పాలన టిఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తుందని, టిఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికా రంలోకి వచ్చాక కర్ఫ్యూలు, మాఫియాలకు చెక్ పెట్టమని చెప్పారు. జై శ్రీరామ్ నినాదాలతో పాల మూరు మార్మోగింది. మండుటెండలోనూ వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. యోగి రాకతో పాలమూరు బిజెపిలో నూతన ఉత్సాహం నింపింది. బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి మిథున్‌రెడ్డి


సభకు హాజరైన ప్రజలు

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య రోడ్ షో..!

## వేలాదిగా తరలివచ్చిన నియోజకర్గ ప్రజలు
## లక్ష మెజార్టీతో శ్రీహరిని గెలిపించండి
## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య
## ఇంత పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడం చాలా సంతోషకరం


మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య

నారాయణపేట ప్రతినిధి,నవంబరు 26 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య మక్తల్ మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు రోడ్‌షో నిర్వహించారు. మొదటగా స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర అభివృద్ధిని మరిచి పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని దుష్ప్రచారం చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి సొమ్ముతో రాజ్యాన్ని ఏలుతుందని దాన్ని తరిమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అని మూడు నాళ్ల ముచ్చటగా నేడు ఆ ప్రాజెక్టు దుస్థితి ఎలా ఉందో ఈ తెలంగాణ ప్రజలందరికి తెలుసని ఇంతకంటే ఎక్కువ ఇంకేమైనా చెప్పాలా అని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుకావడం లేదని దుష్ప్రచారాన్ని మానుకోవాలని మేము ఇచ్చిన ఐదు గ్యారంటీలో 4 పథకాలను అధికారంలోకి వచ్చిన వెంబడే అమలు చేశామని మరొక పథకాన్ని జనవరి నుంచి పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణను సోనియాగాంధి ఇచ్చిందని చెప్పుకోలేని దుస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా అనేక వాగ్దానాలు చేసి కనీసం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, రేషన్ కార్డులు,పింఛన్లు అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. కర్ణాటకలో పెట్రోల్,డీజిల్ ధరలు ఏ విధంగా ఉన్నాయో ఇక్కడ పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఈ మొత్తం నియోజకవర్గంలో పేద కుటుంబానికి వచ్చిన వాకిటి శ్రీహరిపై ఇంత అభిమానంతో వేలాదిగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటువేసి లక్ష మెజార్టీతో ఈ మక్తల్ ముద్దుబిడ్డను శ్రీహరిని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బోస్‌రాజ్‌తో పాటు కర్ణాటక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గవినోల బాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మాన్వి రామారావు, గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ముష్టి రవికుమార్‌తో పాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ అధ్యక్షులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళలు యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు.




హాజరైన నియోజకవర్గ ప్రజలు, నాయకులు

# జిల్లాలో 3530 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం..

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 26 ప్రభాతవార్త:**80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాం గులు, ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యా లెట్ వినియోగంలో భాగంగా ఆదివారం వర కునాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 14 మం ది వృద్ధులు,19మంది వికలాంగులు, అత్యవ సర సేవలకు చెందిన 12 మంది, అచ్చంపే టలో 71మంది వృద్ధులు,51మంది వికలాం గులు, అత్యవసర సేవలకు చెందిన 18 మం ది, కొల్లాపూర్‌లో 26 మంది వృద్ధులు, 36 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్‌కు ధరఖాస్తు చేసుకోగా ఆ దివారం వరకు 247మంది ఓటుహక్కును వినియోగిం చుకున్నారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగంలో భా గంగా ఆదివారం వరకు నాగర్‌కర్నూల్‌నియోజకవర్గం 836 మంది, అచ్చంపేట నియోజకవర్గంలో 1162 మంది, కొల్లాపూర్ నియోజకవర్గంలో 560 మంది పో స్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలో ని ఇతర జిల్లో నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 725 మంది పోస్టల్ బ్యాలె ట్‌ను వినియోగించుకున్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ ఆదివారంతో ముగిసిందని, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈ నెల 28వరకు వినియో గించుకునే అవకాశం ఉందని కలెక్టర్ ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు.


పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న అధికారులు


పోస్టల్ బ్యాలెట్ వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

# భారతదేశ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి నవంబర్ 26 ప్రభాతవార్త:** భారతదేశ రాజ్యాంగ దినోత్సవం సంద ర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేశారు. ఆదివారం ఐడిఓసి సమావేశం హాల్ నందు భారత రాజ్యాంగ ది నోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వస త్తాక, సామ్యవాద లౌకిక, ప్రజాస్వామ్య, గ ణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి పౌ రులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన విశ్వాసము, ధర్మము, ఆరాధనలతో స్వేచ్ఛను అంతస్తు హోదాలోను, అవకాశములోను సమానత్వంను చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యమత్యమును , అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రా తృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించుకుని మనంగా రూపొందించుకున్న భారత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేముగా సమర్పించుకుంటున్నామని ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ఠ పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, స్థానిక సంస్థలు, రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు, ఎంఆర్ఓ నరేందర్, జ్యోతి, సరిత రాణి, ఎస్‌సి కార్పోరేషన్ రమేశ్‌బాబు, సిపిఓ లక్ష్మన్, చేనేత మరియు జౌళి అధికారి పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్నికల అధికారి కలెక్టర్


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

# కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం.. దొరను సాగనంపుదాం..!

## ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ గెలుపు తథ్యం

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బహిరంగ సభ భారీగా జనసంద్రంతో కిక్కిరిసింది.నారాయణపేట నియోజకవర్గంలో వివిధ మండలాల నుంచి దామరగిద్ద, ధన్వాడ, మరికల్, నారాయణపేట నుండి పెద్ద ఎత్తున గ్రామాలలో యువత, మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు కరెంటు అమలవుతుందని చెప్పడానికి వారికి ఏముందో అర్థం కావడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా తయారు చేశారని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధిని విస్మరించారని ఆ తల్లి కలలుగన్న తెలంగాణ సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అలాగే రూ. 2500 నెలసరి మహిళల అకౌంట్లో రూ. 4 వేల పెన్షన్ మహిళలకు రూ. 400లకే సిలిండర్ అలాగే అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అందుకొరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. నారాయణపేటలో ఒక దొర నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆ దొరను ఆ దురహంకారాన్ని అణచడం కొరకు ప్రతిఒక్క కార్యకర్త సైనికుని వలె గ్రామగ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ ప్రతి కార్యకర్త హస్తం గుర్తుకు ఓటువేసి వేయించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నారాయణపేటలో ఎగిరేది కాంగ్రెస్ జెండా మాత్రమేనని రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఈ కుటుంబ పాలన అంతం చేయడం కొరకు కంకణబద్దులై కదలాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేద ప్రజలకు ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇల్లు, రేషన్‌కార్డు ఇవ్వలేదని డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో ఈ నియోజకవర్గంలో ఈ జిల్లాలో ఎక్కడైనా ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు చూపిస్తారా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే బతుకులు మారతాయనుకుంటే కల్వకుంట్ల కుటుంబం బాగుపడింది కాళేశ్వరం ప్రాజెక్టుతో వేల కోట్లు దోచున్నారని తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ దొర సంపాదించిన అక్రమాలను బయటికి తీసి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి పర్ణికరెడ్డి, మాజీ డిసిసిబి అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, అభిజిత్‌రెడ్డితోపాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి


పజలకు అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి


హాజరైన ప్రజలు

# ఉరుకులు.. పరుగులు..!

## ప్రచారం గడువు..ఇక రెండు రోజులే
## సమీపిస్తున్న ఎన్నికలు
## ఆందోళనలో అభ్యర్థులు
## గెలుపు కోసం వ్యూహప్రతివ్యూహాలకు పదును

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 26,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు స మీపిస్తున్న కొద్దీ అభ్యర్థులు ఉరుకులు..పరుగులతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.సమయానికి తినేది లేదు..కునుకు తీసేది లేదు. ఎంత సేపు ఎన్నికల పైనే ధ్యాస.ఫలితంగా ఆందోళన అంతులేనంత పెరుగుతోంది.వనపర్తి నియోజకవర్గంలో తీవ్ర పోటీ నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి.మేఘా రెడ్డి,బీజేపీ అభ్యర్థి.అనుజ్ఞ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నా రు.ఒక వైపు అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా.మరో వైపు అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు.

**ప్రచారం..రెండు రోజులే...**

ప్రచారానికి కేవలం రెండు రోజుల సమయమే ( ఈ నెల 28న తేదీ వరకు) ఉంది.దీంతో రోజులు తరుగుతున్న కొద్ది అభ్యర్థుల్లో ఆత్రుత పెరుగుతోంది.ఓటర్లను తమ వైపు ఎలా తిప్పుకోవాలనే ఆలోచనల్లో



తలమునకలవుతున్నారు.దీంతో కాలంతో పోటీ పడుతున్నారు.రోజు వారీగా ప్రణాళికలు రూ పొందిస్తూ ముందుకు సాగుతున్నారు.తెల్ల వారు జామున మొదలు..అర్ధరాత్రి వరకు ఎన్నికల బిజీలోనే గడు పుతున్నారు.ఉదయం 7 గంటలకే ప్రచారంలోకి జారుకుంటున్నారు. వేకువజామున,రాత్రి 11 గంటల తర్వాత ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులను,తటస్థంగా ఉన్న వారిని,ఎదుటి పార్టీలోని అసంతృప్తు లను ఒంటరిగా కలుస్తూ వారి సాయం కోరుతున్నారు.

**పనుల్లోకి వెళ్లకముందే ప్రచారం.**

గ్రామాల్లో ప్రజలు పనులకు వెళ్లకముందు,పట్టణంలో ఇతర పనుల కు వెళ్లకముందే కలిసేందుకు ఉదయం 6,7 గంటలకే ప్రచారం మొదలు ప్రారంభిస్తున్నారు.తిరిగి గ్రామాల్లో వ్యవసాయ,కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చాకా,సాయంత్రం పనులు ముగించుకుని ఇళ్లకు చేరిన సమయంలో సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు ప్రచారం,కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నారు.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ వారికే భోజన సౌకర్యాం కల్పిస్తున్నారు.అలాగే గ్రామ,డివిజన్ ఇన్‌చార్జ్‌లతో అభ్యర్థులు ఫోన్ లో ఎప్పటికప్పుడు సమాచారం,అక్కడి పరిస్థితులు తెలుసుకుంటూ అవసరమైన సల హాలు,సూచనలు అందిస్తున్నారు.వారికి కావాల్సిన సామగ్రి సమకూ రుస్తున్నారు.అలసినా విశ్రాంతి లేకుండా గెలుపు కోసం అవిశ్రాం తంగా శ్రమిస్తున్నారు.వ్యూహ ప్రతివ్యూహాలతో ఎన్నికల కదనరం గంలో దూసుకుపోతున్నారు.

**ఓటుకు భలే డిమాండ్..**

పోటాపోటీగా ప్రచారాలు,ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటున్న అభ్య ర్థులు వలస ఓటర్లపై దృష్టి పెట్టడంతో ఓటుకు మరింత డిమాండ్ పెరిగిపోయింది.ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.5 వేలు ఆఫర్ చేస్తున్నట్లు తెలిసింది.రవాణా ఖర్చులు అదనంగా ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం.మరికొందరు అభ్యర్థులు తాము గెలిస్తే డబుల్ బెడ్ రూం ఇళ్లు,ఇంటి స్థలాలు,వంటివి ఇప్పిస్తామని ఆశ పెటుతున్నారని తెలిసింది.

## తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఉప్పునుంతల, నవంబరు 26 ప్రభాతవార్త :** తోటి మిత్రుడు ఆలూరి కురుమయ్య అకాల మరణవార్త విన్న తోటిమిత్రులు కలత చెందారు. మిత్రుడు ఆలూరు కురుమయ్య చనిపోవడంతో కలత చెందిన తోటి మిత్రులు ఆదివారం ఉదయం మృతుని స్వగృహం వద్ద మృతదేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని భార్యకు తెల్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు వారికి తోచిన సహాయం కింద రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో తోటిమిత్రులు రాము, రమేష్, నాగరాజు,రవి, నాగరాజు, రాముడు, చరణ్, మనోహర్, నగయ్య, మంజుల, అనురాధతో పాటు 30 మంది మిత్రులు పాల్గొన్నారు.



## భూత్పూర్ శివాలయంలో కార్తీకశోభ..!!

**- దీపాల వెలుగు జిలుగుల్లో భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయం..**

**భూత్పూర్,నవంబర్ 26,ప్రభాతవార్త :** కార్తీక పౌ ర్ణమి సందర్భంగా భూత్పూర్ పట్టణంలోని ఎనిమిది శతాబ్దాల చరిత్ర కల్గిన శ్రీరామలింగేశ్వ రాలయంలో కార్తీక శోభ ఉట్టిపడింది. విద్యుద్ దీపాలతో పాటు మహిళలు,బాలికలు వెలిగించిన ప్రమిద లు,వత్తుల దీపాలతో భ్రమరాంబ సహిత రామలిం గేశ్వరుడు వెలిగిపోయాడు. భూత్పూర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలైన శేరుపల్లి(బి),పోతులమడుగు,గోప్లాపూర్‌తో పాటు పలు తండావాసులు ప్రమిదలతో విచ్చేసి శివాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ముఖ్యంగా మహిళలు,బాలబాలి కలు పోటీపడుతూ కార్తీకదీపాల వత్తుల్ని వెలిగించి పరమేశ్వరుడి పట్ల తమకున్న భక్తిప్రపత్తులను వ్యక్తం చేశారు. దీపాల కాంతులతో శ్రీరామలింగేశ్వరాలయం నూతన కాంతుల్ని వెదజల్లిందనే చెప్పవచ్చు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షలు,నిష్టతో దీపాలను వెలిగించి శ్రీరామలింగేశ్వరుడికి ప్రదక్షిణలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయం భక్తులు,మహిళలు,బాలికలు పలు పార్టీ నాయకులతో కిటకిటలాడింది.



## కానయపల్లి గ్రామంలో ముదిరాజుల సమావేశం..

**కొత్తకోట,నవంబర్ 26,ప్రభాత వార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ముదిరాజ్ లకు అన్ని స్థానాల్లో సముసిత స్థానం ఆత్మగౌరవం కల్పిస్తానని,ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో గ్రామ ముదిరాజులు సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేసిఆర్ మురిరాజులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించి,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మత్స్యకారుల అధ్యక్షులు సంద రంగస్వామి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ ముదిరాజ్,మాజి వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజు,వార్డ్ మెంబర్ నక్కల శాంతన్న,శంకరసముద్రం డైరెక్టర్ కె.బొబ్బరయ్య సింగిల్‌విండోడైరెక్టర్ నాగరాజు,డీసిరాములు, వై.అంజన్న,వి.నరసింహ,వివెంకటేష్,వి.శ్రీనివాసులు,ఎన్.నరసింహ,కె.నరసింహ,చింతకాయల శివ, ఎన్.అంజన్న,డీ మన్నెం,డీ.కిష్టన్న,కె శివ,ఎన్.పెద్ద గిరి చిన్న గిరి,ఎన్.జాన్నమ్మ,డీ సాయమ్మ,విసుకమ్మ,ఎన్.రాములమ్మ,డీ దస్తగిరి,డీ తిరుపతి తదితరులు ముదిరాజులు పాల్గొన్నారు.



## నేడు ప్రియాంక గాంధీ గద్వాల పర్యటన

**గద్వాల ప్రతినిధి నవంబర్ 26 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మేళ్ల చెరువు చౌరస్తా రోడ్డు నందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలు ప్రియాంక గాంధీ హాజరవుతున్నట్లు గద్వాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఎన్నికల పరిశీలకులు చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితకు మద్దతుగా ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభకు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాలకుచెందిన కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో స్వతంత్ర అభ్యర్థులు గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పూడూరు ఈశ్వర్, తిమ్మన్న, గద్వాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితకు మద్దతు ప్రకటించారు. సరితమ్మ గెలుపుకు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల పరిశీలకుడు సదా గౌడ, అమరవాయి కృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ..!!

**భూత్పూర్,నవంబర్ 26,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలోని పదోవార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడి కూతురి జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం యాదయ్య,గడ్డం రాములు, గడ్డం ప్రేమ్,గడ్డం శ్రీనివాసులు,మును స్వామి,గడ్డం, భీమాస్వామి,దొబ్బలి శ్రీశైలం, బజారు పరుశురాం,మాల విఠల్‌దాస్ వెంకటేష్,గడ్డం డీలర్ నర్సింహ్మ,గడ్డం రామస్వామి,మండి శేఖర్,గడ్డం నర్సింహులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా జరిగిన మహిళా సీనియర్ కబడ్డీ పోటీలు..

**లింగాల,నవంబరు 26 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడా మైదానం లింగాలలో ఆదివారం మహిళా సీనియర్ మహిళా కబడ్డీ పోటీలు పిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ మహిళా సీనియర్ కబడ్డీ పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి 70 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు. ఈ క్రీడలో 12 మంది క్రీడాకారిణిలు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారిణిలు డిసెంబర్ 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా బుస్సా పూర్‌లో జరగనున్న 70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, యాద య్యగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కుమారస్వామి, మోహన్‌లాల్, రమేష్, అబ్దుల్లా, రాఘవేందర్, ప్రకాష్, భారతి, రామన్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పురంచంద్, రవి, కృష్ణవేణి, మమత, సునిత, నేషనల్ క్రీడాకారులు గణేష్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



## అవినీతి కేసీఆర్ దొరల పాలనను తరిమికొట్టాలి:ఏఐఎస్ఎఫ్

**గద్వాల ప్రతినిధి నవంబర్ 26 ప్రభాతవార్త:** విద్యార్థి నిరుద్యోగులందరు కేసీఆర్ ని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతు అవినీతి కుటుంబ పాలన సాగిస్తూ నియంతృత్వ కేసీఆర్ ని గద్దె దించి తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా సమితి పిలుపునిచ్చింది. ఆదివారం నాడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిందని తెలంగాణ సంపదను ఒకే కుటుంబం దోచుకు తింటున్నదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగుల ఇస్తానని నిట్ట నిలువునా మోసం చేసారని అన్ని విధాలుగా రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేసిన కేసీఆర్‌ను గద్దె దించకపోతే తెలంగాణ అమరవీరుల ఆశయాలు నేరవేరకుండా పోతాయని అందుకే తెలంగాణ అభివృద్ధి కోసం మార్పు కోసం సిపిఐ , టిజెఎస్, మేధావులు, విద్యార్థి యువజన సంఘాలు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గద్వాల నియోజకవర్గం సరితమ్మను, అలంపూర్ నియోజకవర్గం సంపత్‌కుమార్ లను గెలిపించాలని పిలుపునిస్తున్నాదన్నారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయం తీసుకుని ప్రజలను విద్యార్థి నిరుద్యోగులకు పిలుపునిస్తుందన్నారు.



# పౌరులందరికి సమానహక్కులు..!

**రాజ్యాంగ దినోత్సవంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వి.వి.రవికుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికి సమాన హక్కులను కల్పించిందని జిల్లా రెవెన్యూ అధికారి కె.వి.వి. రవికుమార్ అన్నారు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భారత రాజ్యాంగ విశిష్టతను తెలియజేస్తూ దేశంలో అన్ని ప్రాంతాలలో ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం పౌరులందరై సమానమే అని, రాజ్యాంగం ద్వారానే న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ అన్ని ఏర్పాటయ్యాయని, దీని ద్వారానే రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించబడ్డాయని, ఇందుకు కారనమైన భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ కృషి మరువేనిదని అన్నారు. 2015 సంవత్సరంలో డా.బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా నవంబర్ 26న ప్రతిసంవత్సరం రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకోవాలన్న నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆయన కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం డా. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటైన డ్రాఫ్టింగ్ కమిటి రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26నుండి అమలులోకి తీసుకురావడం జరిగిందని, రాజ్యాంగంలో హక్కులు, విధులతో పాటు, బాధ్యతలు ఉన్నాయని వాటన్నింటిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పలువురు రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ, ఇతర కార్యాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి కె. వి.వి. రవికుమార్

# ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు..

**గద్వాల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాలప్రతినిధి నవంబర్26 ప్రభాతవార్త:** ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఆదివారం ఐడిఓసి సమావేశం హాల్ నందు పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి అపూర్వ చౌహాన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 162 పోలీస్ సిబ్బందిలో 74 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నారని, అలంపూర్ నియోజకవర్గానికి మొత్తం 272 పోలీసు సిబ్బంది లో 80 పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్, వనపర్తి, అలంపూర్, దేవరకద్ర , కొల్లాపూర్, అచ్చంపేట, జడ్చర్ల నియోజకవర్గాల నుండి వచ్చిన వారు ఆయా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఓటరు లిస్టులో పేర్లు చెక్ చేయడం, బ్యాలెట్ బాక్స్ నందు బ్యాలెట్ పేపర్ వేయడం కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించారు. పోలింగు రోజు ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎంఆర్ఓ నరేందర్, జ్యోతి, సరిత రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగులు



అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి

# మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ..!

**- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**

**దేవరకద్ర,నవంబరు 26 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



మన్యంకొండలో స్వామి వారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న అర్చకులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధ న్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండేరు గ్రామాభివృద్ధి కోసం ఎంతో చేశా..

**ఎన్నికల్లో అలంపూర్‌లో ఆత్మగౌరవం నిలబెట్టుకుందాం**

**ఇటిక్యాల,నవంబరు 26 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలంలోని కొండేరు తన సొంత గ్రామం కావడంతో తాను తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగుసార్లు ఎంపిగా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధి కోసం ఆయా ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కోసం పని చేశానని మాజీ ఎంపి మంద జగన్నాథం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని ఆయన నివాసంలో మాజీ ఎంపి మంద జగన్నాథం, మంద శ్రీనాథ్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరినవారు అయ్యన్న, నల్లన్న, లక్ష్మన్న, బాలు, రాజేష్ అదేవిధంగా ఉపసర్పంచ్ పశులన్న కుటుంబానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో సోమనాద్రి సమక్షంలో చేరారు. మరో మూడు రోజుల్లో ఎన్నికలు ఉన్నాయని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ ఎంపి మంద జగన్నాథం వారికి సూచించారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ కాలం నుంచి తాను పని చేశానని అలాంటి సీనియర్ నాయకులను కెసిఆర్ దూరం పెట్టారని ఈ ఎన్నికల్లో తమ కుటుంబానికి అన్యాయం చేశారని అలంపూర్‌లో అగ్రవర్ణాల నాయకులు ఆధిపత్యం కొనసాగిస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తన మనిషికి ఇప్పించుకొని సిట్టింగ్ ఎమ్మెల్యేను, 4 సార్లు ఎంపిగా పని చేసిన తమను పార్టీ అగౌరవ పరిచిందని అలంపూర్ నియోకవర్గం అభివృద్ధికోసం తాము పని చేశామని గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు చైతన్యవంతులై అగ్రవర్ణాల ఆధిపత్యం, నిరంకుశ పాలన, రాక్షస పాలనకు నియోజకవర్గ ప్రజలు చరమగీతం పాడి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని ఆత్మగౌరవం నిలబెట్టుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనాథ్, బలిగెర శివారెడ్డి, వెంకటేష్ యాదవ్, సోమనాద్రి జోగుల రవి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం

# షేక్‌పల్లి గ్రామంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల ఫ్లాగ్ మార్చ్..

**ఇటిక్యాల,నవంబరు 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామంలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో సిఏపిఎఫ్ కేంద్ర పోలీస్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తూ ఎన్నికల కోడ్ నియామావళి, ఓటు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయడంపై పోలీస్ కళాబృందం ద్వారా ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కోదండపురం పోలీసుల ఆధ్వర్యంలో సిఏపిఎఫ్ కేంద్ర బలగాలు, పోలీస్ కళాబృందం సభ్యులతో కలసి ఆదివారం క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్న మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్‌మార్చ్ అనంతరం గ్రామంలో పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు సి విజిల్ యాప్ గురించి యువకులకు ఎన్నికల కోడ్ నియమాలు, ఓటుహక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, కళాబృందం వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికలను గ్రామాలలో ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామ ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఎవరైన గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైన ప్రశాంత వాతావరణంను చెడగొట్టి గొడవల సృష్టించే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి నగదు, మద్యం, కానుకలను బహుమతుల రూపంలో ప్రలోభపెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం, ఆస్తులను ధ్వంసం చేయటం, గొడవలు సృష్టించడం వంటివి చేస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే వీటిని ప్రజలు ఫొటో,విడియోస్ తీసి తమ మొబైల్స్‌లలో ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న సి విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు 100 నిమిషాలలోపు చర్యలు తీసుకుంటారని అన్నారు. అలాగే విలువైన ఓటును ఎవ్వరు కూడా డబ్బులకు, మద్యానికి, ఇతర కానుకలకు ఆశపడి అమ్ముకోవద్దని, ఎవరైనా ఓటు వేయమని ప్రలోభాలకు గురిచేస్తే పోలీసులకు, గాని లేదా సంబంధిత ఫొటోలు, విడియోలు సి విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అవగాహన కల్పించారు. ఓటు యొక్క ప్రాముఖ్యతని గూర్చి పాటరూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు, ఇతర వ్యాపారాలు చేసేవారు ఎవరు కూడా 50 వేలకు మించి నగదు రవాణా చేయవద్దని, ఎవరైన అంతకు మించి నగదుగాని, బంగారం గాని రవాణా చేస్తే వాటికి సంబంధించిన రసీదులు, సేల్స్ బిల్లులు తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, కళా బృందం సభ్యులు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



షేక్‌పల్లి గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాల పోలీసులు

## మద్దిగట్లలో వరిధాన్యం తిని 15గొర్రెలు మృతి..!!

**పరామర్శించిన ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి..**



**భూత్పూర్,నవంబర్ 26,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మద్దిగట్లకు చెందిన గొర్రెల కాపరులు పల్లెచెన్నప్ప,అయ్యలప్ప,పెదవడయ్యలకు చెందిన దాదాపు 50గొర్రెలు శనివారం వరిధాన్యం బుక్కి తీవ్ర అస్వస్థతకు గురై ఇందులో 15గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో పాతిక గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. విషయం తెల్సుకున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి గొర్రెల కాపరులను విషయం అడిగి తెలుసుకుని తీవ్ర అస్వస్థతకు గురైన 25గొర్రెలను పశువుల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని చరవాణిలో సంబంధిత పశువైద్యాధికారితో మాట్లాడారు. చనిపోయిన గొర్రెల యజమానులకు ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపిపి కదిరే గొర్రెల కాపరులకు హామి ఇచ్చారు.

## మృతదేహానికి నివాళులర్పించిన నేతలు..



**ఉప్పునుంతల,నవంబరు26 ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పుష్పకళ నాగమ్మ మృతిచెందడంతో ఆదివారం ఉదయం డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగి ల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, గ్రామ సర్పంచ్ అనంత ఇంద్రసేనా రెడ్డి,బిజెపి నాయకులు సతీష్ మాదిగలు నివాళుల ర్పించారు. పరామర్శించిన వారిలో డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుం తల సింగిల్ విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావుతో పాటు అచ్చంపే ట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోదరుడు గువ్వల రమేష్‌లు ఉన్నారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న పోలీసులు

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 26,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్.బి.సిఐ రాగి మధుసూధన్,ఎలక్షన్ సెల్ ఎస్ఐ రామరాజు, వనపర్తి రూరల్ ఎస్ఐ నాగన్న,సిబ్బంది హర్షవర్దన్ రెడ్డి, రాజులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు.



## బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 26 ప్రభాతవార్త:** బాసర ట్రిబుల్ ఐటీలో మొదటి సంవత్సరం చదువుతున్న రామాటీ ప్రవీ ణ్‌కుమార్(22) ఆదివారం తెల్లవారుజామున 4వ అంతస్థులోని తన రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తుడుకుర్తి గ్రామా నికి చెందిన రామాటీ చంద్రయ్య చిన్న కుమారుడు బాసర ట్రిబుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి మనోవేదనకు గురై మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుడికి తండ్రి, ఇద్దరు సోదరులు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేడు శివపార్వతుల కళ్యాణోత్సవం

**చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవారికి ఎదుర్కోళ్లు, 11.55గంటలకు శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం 5.30గంటలకు జ్వాలాతోరణం, 6 గంటలకు కార్తీక దీపోత్సవం, రాతి 11 గంటలకు చంద్ర బింబ దర్శనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఏడుపాయల్లో కిక్కిరిసిన భక్తులు



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సెలవు రోజుతో పాటు కార్తీక మాసం కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కుబడిలో భాగంగా తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవి వీర్‌కుమార్, నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. వేద పండితులు శంకరశర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగ ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఓబిసిల ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మెజార్టీ సీట్లు వస్తే తెలంగాణ ముఖ్యమంత్రి బిసి అభ్యర్థి కావడం తథ్యమని భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాస్ మహల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆలె భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నాయని విచారం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని ముందస్తుగానే ప్రకటించడం గమనార్హమన్నారు. కాంగ్రెస్‌పాలనలో బిసిలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రామచందర్ రాజనర్సింహా, బిసి కుల సంఘాల ప్రతినిధులు ఆరెకటిక, పద్మశాలి, ముదిరాజ్, జంగమ సమాజం అధ్యక్షులు లింగబలిజ, తాలుకాఅధ్యక్షులు, వీరశైవ లింగాయత్, మున్నూరు కాపు, గొల్ల కురుమ, గౌడ, చాకలి, కుమ్మరి, మంగలి, వడ్రంగి, ఔసలి, ఉప్పర, వడ్డెర సంఘాల ప్రతినిధులు, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధీర్ బండారి, ఓబిసి మోర్చా అసెంబ్లి కన్వీనర్ సురేష్‌పూరి, జగన్నాథ్, మల్లికార్జున్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాధవ్ పాటిల్, సంతోష్, పాలింకా సంతోష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపిపి



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి

**మర్కూక్, నవంబర్ 26 (ప్రభాతవార్త):** మర్కూక్ మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన పులి పెంటమ్మ శనివారం మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, గుర్రాల శ్రీను, వార్డు సభ్యులు భాస్కర్, చంద్రయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఉప్పరి కనకయ్య, ఉపాధ్యక్షుడు పిట్ల రమేష్, నాయకులు కనకయ్య, కైలాసం, మల్లేశం, శ్రీను, బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం, నాగరాజు, బలరాం, కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

**-జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి**

**వికారాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారులు, మోడల్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల విధి నిర్వహణలో చేపట్టాల్సిన విషయాలపై జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను పాటిస్తూ, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల న్నారు. ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్ కు చేరేంత వరకు పూర్తి బాధ్యతతో పని చేయా లన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగిం చుకునే విధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు రెండు రోజులపాటు బిఎల్ఓ లతో కలిసి ఓటర్ ఎపిక్ కార్డులు, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఎన్నికల సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సదుపాయం కొరకు ప్రతి నాలుగు పోలింగ్ కేంద్రాలకు ఒక వాహనం ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్లు కేటాయించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేసుకోవాలన్నారు. ఈనె ల 29న ఉదయం 9.30 గంటల నుండి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎన్నికల సిబ్బందిని మధ్యాహ్నం 1.30 గంటలకు వాహనాలలో ఎక్కించి పోలీస్ ఎస్కార్టుతో రిటర్నింగ్ అధికారి చూపిన మార్గం ద్వారా మధ్యలో వాహనాలను ఆపకుండా పోలింగ్ కేంద్రాలకు చేరు కోనేల చూడాలన్నారు. సెక్టోరల్ అధికారులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ తీసుకు వెళ్లేటప్పుడు సహకరించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద తప్పకుండా మైక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధ నల పక్కాగా అమలు చేసి సిబ్బంది అందరూ ఎలాంటి తప్పులు దొర్లకుండా తమ విధులను నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ కో టిరెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నం దున, డబ్బులు, మద్యం పంపిణీ జరగకుండా ఆర్‌ఓ లు, తహసీల్దా రులు, పోలీసు అధికారులు పూర్తి జాగ్రత్త వహించాలని అన్నారు. మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీములు పనిచేస్తున్నాయని, అవస రం మేరకు అదనంగా సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. 48 గంటలు పూర్తి జాగ్రత్తతో విధులు నిర్వహిస్తూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని గుర్తించి తరలించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్త కుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన రోజులలో పోలింగ్, కౌంటింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణన్, డిపిఓ తరుణ్‌కుమార్, డిసిఓ శంకరా చారి, సిపిఓ నిరంజన్‌రావు, ఆడిట్ ఆఫీసర్ వీరభద్రరావు, డీఈఓ రేణుక దేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



సంగారెడ్డిలో రాజ్యాంగదినోత్సవాన్ని జరుపుకుంటున్న మాలమహానాడు



జహీరాబాద్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సంగారెడ్డి మున్సి పాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి జనార్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం మాల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగం ప్రియాంబుల్‌లో ఆదేశికసూత్రాలపై ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం నాయకులు అనంతయ్య, టిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు, కోశాధికారి బి మొగులయ్య, గౌరవ అధ్యక్షులు మేకల విజయ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రామ చందర్, టిపిటిఎఫ్ జిల్లా నాయకురాలు ప్రశాంతి, ఓడిఎఫ్ ఉద్యోగి అరుణ్‌కుమార్, బాలయ్య, మధు, చంద్రం, మేకల జగన్మోహన్, సునీల్, బాలయ్య, శ్రీనివాస్, పుండరీకం పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, నవంబరు 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద వేడుకలను జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఓం ప్రకాశ్ అంబేద్కర్ సంఘం నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:**

74వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరుపుకున్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ నాయకులు, దిగ్గి గ్రామ నాయకులు మాటలు, పాటలతో సభికులను ఉత్తేజ పరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సువర్ణ, సమాతా సైనిక్‌దళ్ నాయకులు బాలరాజ్, విష్ణు, రవి కుమార్, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫొటో/సిద్దిపేట-5 : అ ంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్ చూపిన బాటలో దేశం నడుస్తుంది

ఐడిజేఎన్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య

**సిద్దిపేట రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త :**

అంబేద్కర్ చూపిన బాటలో దేశం నడుస్తుందని ఐడిజేఎన్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. సిద్దిపేటలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో అదివారం డిడబ్ల్యుజేఎస్(ఐడిజెఎన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యద్వారానే రాజ్యాధికారం సాధించవచ్చుని దీని కోసం దళితులు చైతన్యవంతమైన ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలన్నారు. గ్రామాలలోఉన్న వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి విద్యావంతులై ఉండాలన్నారు. అంబేద్కర్ ఏమి కోరుకున్నాడో అది చట్టబద్దంకావాలని అదే ఇప్పుడు అమలవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. దేశంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు ఖజానా ఖర్చు చేయకుండా అభివృద్ధి పేరుతో నాయకులు లూటీ చేస్తున్నారని పేర్కొన్నారు. యువకులు విద్యతో పాటు పనిని సృష్టించుకుని స్వయం ఉపాధి పొంది ఇతరులకు అదర్శంగా నిలువాలన్నారు. డిసెంబర్ 4న ఢిల్లీలో జరిగే నేషనల్ దళిత్ సమ్మిట్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డిడబ్ల్యుజేఎస్ అధ్యక్షులు జంగం రాజలింగం, ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్, నాయకులు దాసరి చంద్రం, ఎల్లం పత్రి ప్రకాష్, కనకయ్య, ఎర్ర నర్సింహులు, మద్దూరి రాజు, అశ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుది దశకు ప్రచారం... ఇక మిగిలింది పంపకాలే

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులు మాత్రమే ఉంది. ఈ కొద్ది సమయం అన్ని పార్టీల అభ్యర్థులకు ఎంతో కీలకం. ఎలాగైనా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని బహుముఖ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమాలే ఎజెండాగా ముందుకు సాగింది. ఇక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మాత్రం అధికార పార్టీ లోపాలను, అవినీతిని, అక్రమాలను, నిరంకుశత్వాన్ని, నిరుద్యోగుల గోస, రైతుల కష్టాలను ఎత్తిచూపుతూ బరిలో ముందుకు నిలిచింది. బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక ఓటును బలపర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివస్తే చేపట్టే గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఇక బిజెపి మాత్రం ఎప్పటిలాగానే మోదీతో ముందుకు సాగుతుంది. నెల రోజులుగా ఎన్నికల కోలాహలం చివరి దశకు చేరుకుంది. టికెట్ కేటాయింపు, నామినేషన్లు, జంపింగ్‌లు, ప్రచారం.. ఇక తాయిలాకు తెరలేచింది. నవంబరు 9న నామినేషన్ పూర్తి అయిన తర్వాత అక్కడ నుంచి ఎన్నికల ప్రచారం నెమ్మదిగా మొదలైంది. ఆ తర్వాత 15న ఉపసంహరణ తర్వాత ఎన్నికల ప్రచారం బేగం పుంజుకుంది. ఆ వేగం క్రమంగా జాతీయ నాయకులు బిజెపి నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సిద్దరామయ్య, డికె శివకుమార్, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, బిఎస్‌పి నుంచి ఆపార్టీ జాతీయఅధ్యక్షురాలు మాయావతి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితర నేతలు బహిరంగ షభలు, రోడ్‌షోలతో ఎన్నికల ప్రచారాన్ని ఉధ్రుతలూగిస్తున్నారు. పార్టీ కీలకనేతలు, అభ్యర్థులు తమ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం ఇప్పటికే రెండు దఫాలుగా నిర్వహించి తమకు ఎందుకు ఓటేయాలో ప్రజలకు వివరించి చెప్పారు. అయితే ప్రజలు ఎవరు సభలకు పిలిచినా ర్యాలీలకు పిలిచినా భారీగా తరలివెళ్తున్నారు. కానీ ఓటు ఎవరికి వేస్తారు అని అంతు చిక్కని ప్రశ్నగానే మిగిలింది.

ఎన్నికలు అనగానే అదోపండుగ వాతావరణంలా కనిపిస్తోంది. ఎందుకంటే నామినేసన్ మొదలుకొని ఓట్లు వేసే నాటి వరకు ఎక్కడ చూసినా జన సందోహం కనిపిస్తుంది. ఉదయం ప్రచారం, సాయంత్రం దావతుల మీద దావతులు జరగడం సహజం. ఇది ఇలా ఉంటే ఎన్నికలకు రెండు రోజుల ముందు నుంచి ఓటుకు నోటు విలువ కట్టి కొనుగోలు చేయడం రాజకీయ నాయకులకు తెలిసిన విషయమే. ఓటు కోసం డబ్బు, మద్యం పంపిణి కావాల్సి ఉంది. అధికారపార్టీ నేతలు హోట్ నుంచి ఓటు దక్కించుకునేందుకు కొంత ఎక్కువ సమయం చెట్టించి ఓట్లు వేయించుకోవాలని నిర్ణయంతో ఉన్నారు. డబ్బు ఖర్చుయింది అనేది ముఖ్యం కాకుండా గెలిచామా లేదా అన్నది ప్రధానంగా అధికార పార్టీనాయకులు అడుగులు వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో పంపకాలు మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే రూ.2వేల నుంచి రూ.3వేలు ఇస్తున్నారు. మరికొన్ని చోట్ల మాత్రం పోలింగ్‌కు రెండు రోజుల ముందు పంపిణి కోసం పోలీసుల కంటపడకుండా నగదును కీలకమైన నేతల ఇళ్లకు చేర్చారు. అయితే పదేళ్లగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉఆన్నరని సమాచారం. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత వల్ల తమకు కలిసి వస్తుందని అధికార పార్టీ ఇచ్చిన స్థాయిలో తాము డబ్బులు ఇవ్వలేమని కాంగ్రెస్ నాయకులు బస్తీల్లో ఓటర్లకు నచ్చ చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే అభ్యర్థులకు సంబంధించిన డబ్బులు, మద్యం దాదాపుగా ఇప్పటికే చేరినట్లు తెలుస్తోంది. పోలింగ్ సమయం సమీపించడంతో ప్రధాన పార్టీలు తాయిలాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అన్ని రోజులు ఒక ఎత్తు చివరిరోజు మరోఎత్తు అన్న విధంగా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ప్రత్యర్థులకంటే ముందే ఆకట్టుకోవాలనే లక్ష్యంతో నగరంలో అన్ని పార్టీలు ప్రలోభాలకు తెరతీశాయి.

బస్తీలు, కాలనీల వారీగా, వర్గాల వారీగా తాయిలాలు ప్రకటిస్తూ..వారికి కావాల్సింది చేస్తూ.. ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పాటాపోటీగా సభలు, రోడ్డు షోలు, పాదయాత్రలకు విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి జనాలను సమీకరిస్తున్నారు.

## శ్రీవారి ఆలయంలో వైభవంగా కృతిక దీపోత్సవం

**కొడంగల్ నవంబర్ 26ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించు కొని కృతిక దీపోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణిమను పురస్కరించుకొని ఆదివారం తిరుమలలో జరిగే విధంగా కొడంగల్ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కృతిక(కార్తీక) దీపోత్సవం కార్యక్ర మాన్ని వైభవంగా నిర్వహించడం విశేషం .ముందుగా ఆస్థాన మండపంలో దీపాలకు సంప్రోక్షణ, పున్యహవచనం కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఉన్న అన్ని ఉప ఆలయాలలో శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి, ఆళ్వార్లు, శ్రీవైఖానసస్వామి, శ్రీఅన్నపూర్ణదేవి, శ్రీగరుడ్మంతుడు, శ్రీఅంజనేయ స్వామి, యాగశాల, నవగ్రహాలు, శ్రీ వరహాస్వామిలతోపాటు ఆలయ గోపురాలకు, ద్వజస్తంభంకి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం దీపాలను వెలిగించారు. అనంతరం శ్రీ వర హ స్వామి ఆలయం ముందు వరిగడ్డితో చేసిన గుడిసేను కాల్చివేశారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్దలతో స్వామి వారిని దర్శించుకొని ఆలయ పరి సరాల్లో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో అలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ తల్లి జాతరకు సర్వం సిద్ధం

**కడ్తాల్, నవంబర్ 26 ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి డిసెంబర్ 02 వరకు కొనసాగనున్నాయి. ఆరు రోజుల పాటు నిర్వహించే జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. జాతరను పురస్కరించుకుని ఆలయాన్ని నిర్వాహకులు సుందరంగా ముస్తాబుచేస్తున్నారు. రకరకాల పూలు, మామిడితోరణాలు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరిస్తున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నివసతులు కల్పిస్తున్నామని, ఆలయ ట్రస్టు శిరోలి, ఈఓ స్నేహలత తెలిపారు.

**జాతర కార్యక్రమాల వివరాలు ఇలా....**

27న కార్తీక పౌర్ణమ అమ్మవారికి క్షీరాభిషేకం, విశేష అలంకరణ, కుంభ హారతి, 28న విశేష పూజలు, రాత్రికి పుష్ప రథోత్సవం (చిన్నతేరు), 29 రాత్రికి అమ్మవారికి రథోత్సవం (పెద్దతేరు), 30న విశేషపూజలు, అమ్మ వారికి బోనాలు, బండ్లు తిప్పుట, 1న కార్తీక దీపోత్సవం సందర్భంగా మహాలింగార్చన, పుష్పార్చన, 2న అమ్మవారికి వివిధ కూరగాయలతో అలంకరణ, జాతర ముగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక జరగ నున్నాయి.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొమురవెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అదివారం పబ్బోజు మల్లయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గొల్లపల్లి అంజనేయులు బాధిత కుటుంబాన్ని అయన పరామర్శించి రూ. 5 వేల అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎక ్కలాదేవి రాజ కడెం కర్ణాకర్, సార్ల అఖిల, పాశం రవి, పాశం శ్రీను, పాశం బాలయ్య, పాశం నర్సయ్య, పాశం భరత్, పాశం రాములు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ రోడ్‌షోకు తరలిన నేతలు

**కొల్చారం, నవంబర్ 26 ప్రభాతవార్త:** కెటిఆర్ రోడ్‌షో కోసం రంగంపేట సర్పంచి బండి సుజాతరమేష్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్, పార్టీ నేత కొమ్ముల రవీందర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు తలారి దుర్గేష్ ఆధ్వర్యంలో రంగంపేట గ్రామం నుండి 200 ద్విచక్ర వాహనాలపై జనం నర్సాపూర్‌కు తరలి వెళ్లారు. అంతకుముందు రంగంపేట గ్రామ పంచాయితీ కార్యాలయం సమీపంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. సునీతారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బండి సుజాత రమేష్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ అరిగె రమేష్, కొమ్ముల రవీందర్‌గౌడ్, బచ్చంగారి సత్యాగౌడ్, కొమ్ముల సాయాగౌడ్, చిట్కుల సురేష్, ఉప్పరి సంగమేశ్వర్, పాడెపు నారాయణ, కంచర్ల నాగరాజు, రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ గోకని రాజాగౌడ్, తలారి దుర్గేష్, ఉసికె సుధాకర్, నీలకంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలం నుంచి...**

**వెల్దుర్తి, నవంబర్ 26 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో కేటీఆర్ రోడ్‌షో జరుగుతుండటంతో ఉమ్మడి వెల్దుర్తి మండలం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం ఉమ్మడి మండలం నుండి వివిధ వాహనాల్లో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్ రోడ్‌షోకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ చందర్, నాయకులు కృష్ణాగౌడ్, గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, కర్రె వెంకటేశం, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలతో పాలు పలువురు తరలి వెళ్లారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు

**వెల్దుర్తి, నవంబర్26 ప్రభాతవార్త:** తూప్రాన్ పట్టణంలోని బ్రాహ్మణపల్లి వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననుండటంతో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం ఉమ్మడి వెల్దుర్తి మండలం నుండి బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, బుచ్చన్నయాదవ్‌ల ఆధ్వర్యంలో బీజేపీశ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

**కొల్చారం మండలం నుంచి...**

**కొల్చారం, నవంబర్ 26 ప్రభాతవార్త:** తూప్రాన్ పట్టణంలోని బ్రాహ్మణపల్లి వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననుండటంతో బీజేపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బీజేపీ శ్రేణులు, మహిళలు భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీ తూప్రాన్‌కు వస్తుండటంతో బీజేపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## రాహుల్‌గాంధీ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొనే జోగిపేటలో నిర్వహించిన బహిరంగ సభలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్య లో ఆదివారం తరలివెళ్లారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో మండలం లోని కోర్పల్ శివంపేట, పుల్కల్, చౌటకూరు తదితర గ్రామాలనుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి, దామోదర్ రాజనర్సింహాలకు అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలకు కాంగ్రెస్ జండాలు కట్టుకుని తరలివెళ్లారు. కాంగ్రెస్ బహిరంగ సభలకు తరలివెళ్లిన వారిలో మాజీ సిడిసి చైర్మన్ బి సుభాష్‌రెడ్డి, పార్కుల రామ్ రెడ్డి, సారా గోవర్ధన్, రామాగౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి కైసర్, గ్రామ శాఖ అధ్యక్షులు పరకాల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు, నాయకులు జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గారెల నర్సింలు, మంగలి చెన్నయ్య, సారా రాములు, గోపాల్ ఉన్నారు.

**అల్లాదుర్గం మండలం నుంచి...**

**అల్లాదుర్గం, నవంబరు 26, ప్రభాతవార్త:** జోగిపేటలో నిర్వహించిన కాంగ్రెస్ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆదివారం తరలివెళ్లారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని బహిరన్‌దిబ్బ, గడి పెద్దాపూర్, ముస్లాపూర్ తదతర గ్రామాల నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలకు రాహుల్ గాంధీ, అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహాలకు సంబంధించిన కాంగెస్ పార్టీ జండాలను కట్టుకుని నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..ఆర్థిక సహాయం అందజేత

**కొండపాక(కుకునూర్‌పల్లి), నవంబర్ 26, ప్రభాతవార్త :**

కుకునూర్‌పల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన నిరుపేద బక్క బాల్‌సాయిలు శనివారం మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అదివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10 వేల అర్థిక సహాయం అందించారు. అలాగే బిఅర్ఎస్ నాయకులు ఎల్లు శ్రీనివాస్‌రడెడ్డి బాధిత కుటుంబానికి రూ.5 వేల అర్థిక సహాయం అందించారు. కాగా కందూరి ఐలయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఓటేసే విధానం తెలుసుకుందాం..



## ఓటరుజాబితాలో పేరు తప్పనిసరి.. ఎన్నికల నియమావళి పాటించాల్సిందే..

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది. అందుకే ఓటు హక్కు పారదర్శకంగా వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుంది. పోలింగ్ కేంద్రానికి చేరుకున్నప్పటి నుంచి ఓటేసి బయటకు వచ్చే వరకు ఓటర్లు సహకరించాల్సి ఉటుంది.

**ఓటరు జాబితాలో పేరు తప్పనిసరి ..**

ఓటుహక్కు వినియోగించుకునే పోలింగ్ కేంద్రం వద్ద ఓటరు జాబితాలో ఓటరు తన పేరు కలిగి ఉండాలి. లేనిపక్షంలో ఓటేసేందుకు అనర్హులవుతారు. అందుకే ముందుగా తన ఓటు ఏపోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవడం ఓటరు ముఖ్య విధి. ఇందుకోసం సంబంధిత బిఎల్ఓ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు. బిఎల్ఓలు ఇచ్చే పోల్‌చిట్టీల వెనుక ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం సమాచారం లభిస్తుంది.

**ఎన్నికల నియమావళి పాటించాల్సిందే..**

ఓటుహక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి. పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల గుర్తులు, కండువాలు, వస్త్రాలు ధరించకూడదు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అధికారులు అనుమతించరు. సాధారణంగా ఓటరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లటమే కాకుండా భద్రత సిబ్బందికి సహకరించాలి. ఓటుహక్కు వినియోగించుకునే వారికి పోల్ చీటీ ఒక్కటే ప్రమాణికం కాదు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 16ధ్రువపత్రాలు ఏదైనా ఒకటి తీసుకెళ్తేనే ఓటేసేందుకు అవకాశం కల్పిస్తారు.

**టెండరు ఓటుకు అవకాశం..**

ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్తే ..ఆలోపే ఎవరైనా తన ఓటు వేసినట్లయితే సదరు ఓటరు.. ఎన్నికల నియమావళి 49-ఏ ప్రకారం టెండర్ ఓటేసే అవకాశం ఉంటుంది. అయితే ఈఓటును ఈవిఎం ద్వారా వేయటానికి వీలుపడదు. బ్యాలెట్ రూపంలో మాత్రమే వేయాల్సి ఉంటుంది. దీనికిసంబంధించిన ప్రక్రియ సదరు పివో ఆధ్వర్యంలో జరుగుతుంది. ఏపీవో ,అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఓటరు జాబితాలో చెక్ చేసుకుంటారు. ఓటు దుర్వినియోగం కావడటానికి అవకాశం తక్కువగా ఉంటుంది. అందుకే టెండర్ ఓట్లు దాదాపుగా నమోదు కావంటున్నారు అధికారులు.

**పోలింగ్ కేంద్రాల్లోకి వీరికి మాత్రమే అనుమతి..**

అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఓటరుతోపాటు పసిపిల్లలు, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మపరిశీలకులు, సెక్టోరల్ అధికారులు, ఈసీఐ ద్వారా అనుమతి పొందిన విలేకరులు, ఈసీఐ ద్వారా అనుమతి పొందిన ఇతరులుకు అవకాశం ఉంటుంది.

**వివిప్యాట్ ద్వారా నిర్ధారించుకోవచ్చు..**

ఈవిఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటం మొదలైనప్పటి నుంచి ఓటు సరిగ్గానే నమోదవుందా అనే సందేహం ఓటర్లకు కలుగుతుంది. అందుకే ఎన్నికల సంఘం ఈసమస్యకు వివిప్యాట్ యంత్రం ద్వారా పరిష్కారం చూపింది. ఓటరు తన ఓటుహక్కు ఉపయోగించుకున్న తర్వాత ఏగుర్తుపై ఓటేశారో ఏడు సెకన్లపాటు వీవీప్యాట్ మిషన్ తెరపై ఆగుర్తు కనిపిస్తుంది. దాని ఆధారంగా ఓటను నిర్ధారించుకోవచ్చు. ఓటేసిన గుర్తు తెరపై కనిపించే గుర్తు సరిపోలితేనే ఓటు పారదర్శకంగా పడినట్లు లెక్క. లేనిపక్షంలో పివోకు ఫిర్యాదు చేయవచ్చు.

**ఓటింగ్ ప్రక్రియ ఇలా..**

ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి (పివో), అదనపు ప్రిసైడింగ్ అధికారి (ఏపివో), ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో)విధులు నిర్వర్తిస్తారు. ఓటర్లు వీరికి సహకరించి ఓటు హక్కు వినియోగించుకోవాలి. తొలుత ఏపివో ..ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వ్యక్తి పేరు సంబంధింత పోలింగ్ కేంద్రం ఓటరు జాబితాలో ఉంటే ఓటరు గుర్తింపు, క్రమసంఖ్య..పేరు గట్టిగా చదివి వినిపిస్తారు. అభ్యర్థుల ఏజెంట్లు సరేనని ఒప్పుకుంటే ఒకసారి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు చెక్ చేస్తారు. అనంతరం ఓపివో -1 మూడు బాధ్యతలు (ఓటరుకు సిరా వేయడం. 17ఏ రిజిస్టర్‌లో ఓటరు వివరాలు నమోదు చేయడం. ఓటరు స్లిప్ రాయడం )నిర్వర్తిస్తారు. వీటి తర్వాత ఓటరు..ఓపివో -2 దగ్గరికి వెళ్తే పోల్ చీటి తీసుకుని కంట్రోల్ యూనియన్ (సియూ)లో బటన్ నొక్కి ఓటేసే అవకాశం కల్పిస్తారు. ఓటరు..కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ఓటు వినియోగించుకుని బయటకు వస్తారు. ఇలా ఓటింగ్ ప్రక్రియ సాగుతుంది. ఈక్రమంలో ఏవైనా అనుమానాలు, సందేహాలు ఉంటే సంబంధిత ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. ఈవిధానాన్ని పివో పర్యవేక్షిస్తూ రెండు గంటలకోసారి నమోదైన పోలింగ్ శాతాన్ని సెక్టోరియల్ అధికారులకు చేరవేస్తారు.

## బిఆర్ఎస్‌కు ఓటేసి ఆనంద్‌ను దీవించండి

**మర్పల్లి నవంబర్26 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఆదివారం సబితా ఆనంద్ ఓన్నికల ప్రచారం నిర్వహించారు. మండల నాయకులు అమెకు ఘన స్వాగతం పలికారు మందిరం మజీదులో ఆమె పూజలు ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అమె కోరారు. పించను, రైతుబందు, కళ్యాణలక్ష్మి, వంటి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కు దకుతుందని అలాంటి ప్రభుత్వానికి మరోమారు ఓటువి గెలిపించాలని కోరారు. కాంగ్రేస్‌కు ఓటువేస్తే మరో సారి అందకారమే మిగులుతుందని టిఆర్ఎస్‌కు ఓటు వేసి మెతుకు ఆనందును గెలిపించాలని వారు కోరారు ఈసమావేశంలో నాయకులు మొహన్‌రెడ్డి సీనియర్ నాయకులు ప్రబాకర్‌గుప్తశోభారాణి, మిత్ర, శీను ముదిరాజ్, ఎంటీసి సంగీత వసంత్, సోయల్, రాజు, రాచన్న, గ్రామాద్యక్షులు గఫర్, గౌస్ సంజీవరెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ

**మర్పల్లి నవంబర్26 ప్రభాతవార్త :**
కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాపి చేయడం చేయడం జరుగుతుందని జిల్లా గ్రాందాలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి మార్కెట్ మాజి ఉపాద్యక్షులు రామేశ్వర్, పట్లూర్ సురేస్, సుభాస్‌యదవ్, మార్కెట్ మాజి చైర్మెన్ సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రలోని పలు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీకి ఓటువేసి ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాని వారు ఓటర్లను కోరారు. ఈసమావేశంలో మండల పార్టీ అద్యక్షులు రవెందర్, రాములు యాదవ్, శేకర్‌యాదవ్, మల్లేష్, సలీం, నాగేస్ పలువురు మైనార్టీ యాయకులు కార్యకర్తలు పాల్గోని ప్రచారం నిర్వహించారు

## గ్రామాలలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**ధారూర్ నవంబరు26, ప్రభాతవార్త :**
గ్రామాలలో జోరుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ధారూర్ మండల పరిధిలోని పిసిఎం తండా, శేరిగడ్డ తండా, జిడి గడ్డ తండాలలో జడ్పిటిసి సుజాత వేణు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి ఉమ పార్వతి సర్పంచ్ సునీత శంకర్ నాయక్‌తో కలిసి ఆదివారం ఇంటిటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గతంలో పాలించిన కాంగ్రెస్ అభివృద్ధి చేసిందేమి లేదని, బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలు నాయక్, శంకర్ నాయక్, వెంకట్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గిరిజన మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ జూడో లీగ్‌కు ఎంపికైన చేవెళ్ల విద్యార్థిని దీపిక



3వ సౌత్‌జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ జూడో లీగ్ చాంపియన్‌షిప్‌లో వెండి పతకాన్ని సాధించి విజేతగా నిలిచిన విద్యార్థిని దీపిక

**మొయినాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చేవెళ్ల విద్యార్థిని దీపిక జాతీయ స్థాయి జూడో లీగ్ పోటీలకు ఎంపిక అయ్యింది. ఇటీవల కేరళలోని త్రిస్సుర్‌లో నిర్వహించిన 3వ సౌత్‌జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ జూడో లీగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న దీపిక విజేతగా నిలిచి వెండి పతకాన్ని సాధించింది. దీంతో దీపిక వచ్చే నెల డిసెంబర్ 25 నుంచి 28 వరకు లక్నోలో జరుగనున్న ఆలిండియా ఉమెన్స్ జూడో లీగ్‌కు ఎంపిక అయ్యింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు డిఆర్‌సిఓ శారద వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి దీపికను అభినందనలతో ముంచెత్తారు. జోనల్ స్థాయిలో వెండి పతకం సాధించిన దీపికను అభినందించిన వారు జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని వారు శుభాశీస్సులు అందజేశారు.

**మనోహర్‌రెడ్డి గెలుపు పల్లె ప్రగతికి మలుపు : ఎంపిటిసి**
**పెద్దేముల్, నవంబరు 26, ప్రభాతవార్త:** డీసీసీబి చైర్మెన్, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి తోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, మనోహర్‌రెడ్డి గెలుపే పల్లె ప్రగతికి మలుపని పెద్దేముల్ యంపిసిటి పడగల్ల అంబరయ్య అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబరయ్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని అన్నారు. .ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ళ గోపాల్, వార్డు మెంబర్ మల్లేష్, నాయకులు యేసురత్నం, వెంకటయ్య, రాజు, లక్ష్మన్, అనంతయ్య, సమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## మొండి గౌరెల్లిలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**యాచారం నవంబరు26, ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బడే కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి ఓటు వేయాలంటూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బడే కుమార్, మాజీ సర్పంచ్ ఏడేల్లి యాదయ్య మాట్లాడుతూ.... గ్రామాల్లో ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని వారిని ఎవరు మభ్యపెట్టిన మారే ప్రసక్తి లేదని దీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులు, యాచారం మండలం ఫార్మా బాధితులు, మొండి గౌరెల్లిలో విషయాన్ని వెదజల్లే మైనింగ్ క్రషర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమం సాగుతుందని హెచ్చరించారు. మైనింగ్ ఫార్మా బొక్కల కంపెనీ వల్ల ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. రంగారెడ్డి గెలిస్తే వాటి నుండి విముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి యాదయ్య, సంఘం రవి, యాస ముత్యాల రెడ్డి, మేకల శివ, తాంద్ర యాదయ్య, గుర్రం మల్లారెడ్డి, కుంటి ఐలేష్, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### తమ్మాలోనిగూడలో :

మండల పరిధిలోని తమ్మాలోనిగూడలో ఇంటింటా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలు నాయకులు వివరించారు. ఈ సందర్భంగా చేయ్యి గుర్తుకు ఓటు వేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ నాయకులు గోరటి గణేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం : కాలే యాదయ్య



తంగడ్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య

**చేవెళ్ళ, నవంబర్ 26, ప్రభాతవార్త**
తెలంగాణ అభివృద్ధి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం తంగడ్‌పల్లి, మడికట్టు, తలారం, దుద్దాగు గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ మరింత అభివద్ధి చేందాలంటే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలాన్నరు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మాయ మాటలు నమ్మిమోస పోవద్దని, ఎం అభివృద్ధి చేశారని గ్రామాలల్లోకి వస్తున్నరని నిలదీయాలన్నారు. మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్‌పిటిసి మర్పిల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి, వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు బక్కరెడ్డిరవీందర్‌రెడ్డి సర్పంచులు సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు అనుష సత్తయ్య, గుడెపు సురేందర్, బీమయ్య, మల్లారెడ్డి, లావణ్యశంకర్, మోహన్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, సత్యనారాయణచారి, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల నాగర్జునరెడ్డి, డైరెక్టర్‌లు క్రిష్టా, మెంకటేష్, మాజీ డైరెక్టర్ ఘని తదితరులు పాల్గోన్నారు

**ముదిరాజ్‌లను అన్ని విధాలుగా అదుకుంటాం : కాలే యాదయ్య**
తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్‌లను గుర్తించిందని, ముదిరాజులను అన్ని విదాలుగా అదుకుంటామని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం గోల్లపల్లి శివారులోని బిఎస్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చేవెళ్ల నియోజకవర్గ మదిరాజ్‌ల ఆత్మీయ సమ్మెళనను మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ ముదిరాజులకు సిఎం కెసిఆర్ సముచిత స్దానం కల్పించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్‌పిటిసి మర్పిల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి, వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు బక్కరెడ్డిరవీందర్‌రెడ్డి సర్పంచులు సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు అనుష సత్తయ్య, గుడెపు సురేందర్, బీమయ్య, మల్లారెడ్డి, లావణ్యశంకర్, మోహన్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, సత్యనారాయణచారి, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల నాగర్జునరెడ్డి, డైరెక్టర్‌లు క్రిష్టా, మెంకటేష్, మాజీ డైరెక్టర్ ఘని తదితరులు పాల్గోన్నారు.

# పంటల నూర్పిడి కల్లాలుగా మారిన రోడ్లు...ప్రయాణీకులకు ఇక్కట్లు

**కందుకూరు, నవంబర్ 26, ప్రభాతవార్త:**
రోడ్లనే పంటనూర్పిడి కల్లాలుగా మార్చుకుని కాలం వెల్లదిస్తున్న రైతులు, రోడ్లపైన జరుగుతున్న పంటల నూర్పిడితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ఈసమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు పాలకుల వైపు చూస్తున్నారు. వివరాలలోకి వెలితే గ్రామీన ప్రాంతాలలో పంటల సాగువిస్తీర్ణం పెరగడం వలన రైతులు సాగుచేసిన పంటల నూర్పిడికి సరైన స్తలం (కల్లాలు) లేకపోవడం వలన సమీపంలో ఉన్న సిసి రోడ్లను, బిటి రోడ్లను కల్లాలుగా మార్చుకుని వాడుకుంటున్నారు. పూర్వకాలంలో తక్కువ మంది మాత్రమే వ్యవసాయం సాగుచేసేవారు. వారి బావులవద్ద వరి, జోన్న, సజ్జ, అముదం, కంది, ఉల్వల వంటి పంటలను సాగుచేసేవారు. అనాదు ప్రతి రైతు తమ పంటపొలాల వద్ద పంటల నూర్పిదికి కల్లాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుని పంటలు కోతకువచ్చే సమయంలో చదునుచేసుకుని పశువుల పేడతో అలుక్కుని సిద్దం చేసుకునేవారు. పరిస్తితులు మారడంతో చిన్న సన్నకారు రైతులు అవకాశాలను అందిపుచ్చుకుని బోర్లు వేసుకుని వ్యవసాయం చేస్తున్నారు. వారికి ఉన్న తక్కువ స్తలంలో కల్లాలను ఏర్పాటు చేసుకోలేక పంటలు కోతకు వచ్చే సమయంలో రోడ్లపైకి వచ్చి పంటల నూర్పిడి కార్యక్రమాలు చేస్తున్నారు. రోడ్లపైన పంటల నూర్పిడి కార్యక్రమాలు జరగడం వలన అమార్గంలో ప్రయానం సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో దాన్యాన్ని రోడ్లుపైనే కుప్పలు పోసి ఉంచడం కుప్పలచుట్టు రాల్లను పెట్టడం వలన ప్రమాదాల తీవ్రత పెరిగిపోతుంది. గతంలో ఎన్అర్ఇజిఎస్ కార్యక్రమాల ద్వారా రైతులకు కళ్ళాల ఎర్పాటుకు అవకాశం కల్పించిన పాలకులు ప్రజలకు అంగాహన కల్పించడంలో విఫలమైనారు. దానివలన ఎన్అర్ ఇజిఎస్ పథకంద్వారా కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకోలేక పోయారు. దానితో రైతులు అఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఈ పరిస్తితులలో రైతులు గత్యంతరం లేక తాము పండించిన పంటలను నూర్పిడి చేసుకోవడానికి రోడ్లను అశ్రయించక తప్పడంలేదు. ఈ పరిస్తితులను గుర్తించి ప్రభుత్వం వెంటనే రైతాంగానికి పంటపొలాలవద్ద పంటనూర్పిడి కల్లాలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలని రోడ్లపైన జరుగుతున్న పంటనూర్పిడి కార్యక్రమాలను నియంత్రించి ప్రమాదాలను నివారించాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.



మండలంలోని ఎన్‌టిఆర్ తాండావద్ద సిసిరోడ్డుపైన వడ్లు అరబోసిన రైతులు

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి : కెఎస్ రత్నం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం

**షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :**
డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ, అప్పారెడ్డిగూడ, మన్మర్రి, బోడంపహాడ్, షాబాద్, మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ, గోపిగడ్డ, సీతారాంపూర్, పోతుగల్, తాళ్లపల్లి, లక్ష్మారావుగూడ, వెంకమ్మగూడ, మక్తగూడ, ఏట్లఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, చందన్‌వెల్లి, దైవాలగూడ, నాగర్‌కుంట, మాచన్‌పల్లి గ్రామాల్లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపిద్దామని, కాళేశ్వరంలో వేల కోట్ల కుంభకోణం చేశారని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసీని సీఎంను చేస్తామన్నాడు. ఎస్సీలకు కులాల వర్గీకరణ చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభరత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మండల అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మహేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేందర్, గోపాల్, మహేష్, క్యామ నారాయణ, జైపాల్‌రెడ్డి, గురుస్వామి, ఆయా గ్రామాల శక్తి కేం ద్రాల ఇంచార్జిలు, బూత్ కమిటీల సభ్యులు తదితరులు ఉన్నారు.

# అవినీతి పాలనను అంతం చేద్దాం

**-డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**



కాంగ్రెస్‌లో చేరిన అవుసల నర్సింహచారీ తదితరులు

**పెద్దేముల్, నవంబరు 26, ప్రభాతవార్త:**
అవినీతి బిఆర్ఎస్ పాలనను అంతమొందించేందుకు ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలవాలని డీసీసిబి చైర్మెన్, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దేముల్ సోసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి అధ్వర్యంలో ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ నాయకులు అవుసల నర్సింహచారీ, రాజేశ్, వంశీ, రఘు తదితరులు మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారేంటీలను చూసే ఆయా పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. సీనియర్ నాయకులు అవుసలి నర్సింహచారీ మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి గెలుపుకు తమవంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కుల మతాలకు అతీతంగా రచించబడిన భారత రాజ్యాంగం**
**మొయినాబాద్, నవంబర్ 26 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని కుల మతాలకు అతీతంగా రచించారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎంగని శివకుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించిన పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఎనికేపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల్లో కంటే భారత రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం ఇచ్చిన ఉత్తమమైన రాజ్యాంగం అని కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగంపై గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చేవెళ్ల జయరత్నం, యెంగని మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. మాజీ సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు కావాలి రమేష్, చేవెళ్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ ఎనికేపల్లి గ్రామ అధ్యక్షుడు న్యాలాటి రాజేష్, ఉపాధ్యక్షుడు చేవెళ్ల అనిల్, నాయకులు ఎలగని సత్యనారాయణ, అల్లం వెంకటేష్, వార్డు సభ్యుడు గొంగళ్ల అమరేందర్‌రెడ్డి, ఈదులకంటి వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం : మధుసూదన్‌రెడ్డి**
**షాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముద్దెంగూడ, బోడంపహాడ్, చర్లగూడ, ఆస్పల్లిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీల గురించి వివరించి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కా ంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. అదేవి ధంగా షాబాద్ మండల కేంద్రంలో ఎంపీటీసీ ఆశోక్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటి గురించి వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మద్దూర్ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, కోరే చెన్నయ్య, పెంటయ్య, నాయకులు దండు రాహుల్‌గుప్తా, తమ్మలి రమేష్, రవీందర్, గౌరీ, మల్లేష్, అక్తర్ పాషా, రాములు తదితరులు ఉన్నారు.

# కేఎల్ఆర్‌కు ఘనస్వాగతం పలికిన మహేశ్వరం గ్రామస్థులు



కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆకుకూర పూలమాలతో ఘనస్వాగతం పలుకుతున్న మహేశ్వరం గ్రామస్థులు, తదితరులు

**మహేశ్వరం, నవంబర్ 26(ప్రభాతవార్త) :**
మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ తరుపున భరిలో దిగిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం చేయడానికి వెళ్లిన సమయంలో గ్రామస్థులు ఆకుకూర పూల మాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రజలను ఉద్దేశించి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో గెలిచి అమ్ముడుపోయి మంత్రి అయిన సబితారెడ్డి ఏం చేసిందని, రైతుబందు వచ్చిందా, బంగారు తెలంగాణ వచ్చిందా అంటే రాలేదంటూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సమాధానం ఇచ్చారు. కేసిఆర్ ఇచ్చిన మాట తప్పుడు... కాంగ్రెస్ పార్టీకు ఎందుకు ఓటు వేయాలంటే మీకు గతంలో ఇచ్చిన భూములను కేసిఆర్ లాక్కోవడానికి చూస్తున్నాడని వివరించారు. అలా కాకూడదు అంటే కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఆ భూములను మీ సొంతం చేస్తూ పక్కా రిజిస్ట్రేషన్ చేయిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కాంగ్రెస్ జోష్ .!

**తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :**
తాండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వార్డులో మహిళా నాయకురాలు జ్యోతిగౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సాధ్యమని చెప్పారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులకు మద్దతు ధర



ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న సంఘం సభ్యులు

**బొంరాస్‌పేట్, నవంబర్26, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్ధతు ధర లభిస్తుందని బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఐకేపి మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు ఉపయోగించుకోని ప్రభుత్వం అందించే మద్ధతు ధరను పొందాలని అన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2203 రూ,,లు సాధారణ రకానికి 2183 రూపాయాల ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యంను సరైన తేమశాతం వచ్చే విధంగా అరబెట్టి చెత్త, తాలు, మట్టిపెడ్డలు, రాళ్ళు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంతోష, కార్యదర్శి అంజమ్మ, ట్రెజర్ వసంత, వీఓఏ శ్రీనివాస్‌చారి, సీసీ లక్ష్మరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్ ఎన్నిక**
**మేడ్చల్, నవంబర్ 26. ప్రభాతవార్త :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టియుటిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మేడ్చల్‌కు చెందిన ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యాడు. నగరంలో జరిగిన ఎస్‌టియుటిఎస్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర స్థాయి నాయకత్వం కోసం జరిగిన ఎన్నికల్లో మేడ్చల్ నుండి ప్రేమ్‌కుమార్‌కు రాష్ట్ర కమిటిలో స్థానం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల సాధన, ప్రభుత్వ పాఠశాలల సంరక్షణ కోసం తన వంతు పోరాటం చేస్తానని అన్నాడు. రాష్ట్ర కమిటి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపాడు.

**మేడ్చల్‌లో నేటి నుంచి ఉచిత ఫిజియోథెరపి క్యాంపు**
**మేడ్చల్, నవంబర్ 26. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని సమగ్ర దివ్య హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో పట్టణంలో నేటి నుండి డిసెంబర్ 1 వరకు ఐదు రోజుల పాటు ఉచిత ఫిజియోథెరపి క్యాంపును నిర్వయిస్తున్నట్లు నిర్వహకుడు కైలాష్ తెలిపాడు. పట్టణంలోని బస్ డిపో ఎదురుగా జాతీయ రహదారి పక్కన ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 6.30ల వరకు చేపడుతామని పేర్కొన్నాడు. ఈ శిభిరంలో రక్తపోటు, వెన్నునొప్పి, చెతి నొప్పి, ఉబకాయం, ధీర్ఘకాలిక తలనొప్పి, పక్షవాతం, నిద్రలేమి, గ్యాస్ సమస్య, మలబద్దకం, కడుపు నొప్పి, గర్భాశయ నొప్పి, చర్మ, పైల్స్‌కు చికిత్స చేయబడునని సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరాడు.

## నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్లు అధోగతే

**- జైభారత్ జస్ట్ ఓట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గోల**



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

**తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :**
ఎన్నికల్లో ధన బలానికి లొంగకుండా.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జై భారత్ జస్ట్ ఓట్ తెలంగాణ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గోల అన్నారు. ఆదివారం తాండూరులోని ఇందిరాచౌక్‌లో ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి.. ఓటు అమ్ముకుంటే బ్రతికి ఉన్నా శవంతో సమానం పోస్టర్‌ను జైభారత్ జాతీయ అధికా ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికా వల్లభ, జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గోల, జాతీయ సమితి సభ్యురాలు లక్ష్మిశ్రీ, రాష్ట్ర కమిటి సభ్యులు ఖలీల్, స్థానిక అటో స్టాండ్ నాయకులు గౌస్, షఫీ, జావేద్, సద్దాం, మోహిన్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ.. నిలువరిస్తూ జైభారత్ గత 15ఏళ్లుగా విస్తృత ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. కర పత్రాల ద్వార ప్రజకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల మన భవిష్యత్తు అధోగతే అన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని, ధన బలానికి లొంగవద్దని తెలిపారు.

## ప్రార్ధన స్థలం వద్ద వైన్‌షాపుకు అనుమతులు ఇవ్వరాదు

**-తట్టెపల్లి మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు**



ఎక్సైజ్ సిఐకు పిర్యాదు చేస్తున్న తట్టెపల్లి మెథడిస్ట్ సంఘ సభ్యులు

**పెద్దేముల్, నవంబరు 26, ప్రభాతవార్త:**
ప్రార్ధన స్థలం వద్ద వైన్‌షాపుకు అనుమతులు ఇవ్వరాదని తట్టెపల్లి మెథడిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు కే.నర్సిములు, గోపాల్, జగన్, అంతయ్య, యేసప్ప, ఎంకప్ప, చంద్రప్ప, దేవప్ప, విద్యాకర్, బక్కప్ప, పెంటప్ప తదితరులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం తాండూరు ఎక్సైజ్ సిఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా తట్టెపల్లి – తొరుమామిడి మార్గంలో శిలువ ఏర్పాటు చేసారని, అప్పటి నుంచి అక్కడ గుడ్ ఫ్రైడే, ఈస్టర్, ఉపవాస దీక్షలు, పసక తదితర పండుగలను జరుపుకుంటున్నామని అన్నారు. అటువంటి పవిత్ర స్థలం వద్ద వైన్‌షాపు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పవిత్ర స్థలాల వద్ద మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వరాదని, ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్**

**కొడంగల్ నవంబర్ 26ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు సంభందించి పెండింగ్‌లో ఉన్న డీఏ, ఇతరాత్ర ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైద్రాబాద్‌లోని కాచిగూడలో నిర్వహించిన ఎస్టీయూ 77వ వార్షిక కౌన్సిలర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఏ, పీఆర్సీ, సరెండర్ లీవు, ఎన్ క్యాష్‌మెంట్, వైద్య బిల్లులు, జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ, రుణాలు క్లెయిమ్స్‌లతో పాటు ఇతరాత్ర బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే ఉపాద్యాయులకు చెల్లింపులు జరుపాలని ప్రభుత్వాన్ని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఫాం నెంబర్–12 ద్వారా నమోదు చేసుకున్న ఉపాద్యాయులందరికి పోస్టల్ బ్యాలెట్ అందించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరిస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయ పింఛనర్లందరికి ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని రాజకీయ పార్టీ లు తమ ఎన్నికల మ్యానిఫెస్టో(ప్రణాళిక)లో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.షఫీతో పాటు రాష్ట్ర నాయకులు బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షులు